www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -104 ఆదివారం 13 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన

మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు



2లో

## ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ భారత్ చిత్రపటాన్ని బహూకరించిన మాధవ్

చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడమంటే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లేనన్న తెలంగాణ బీజేపీ



2లో

## కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం...

కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!

మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థిని

తమ హాస్టల్ కు వస్తే కౌన్సెలింగ్ ఇస్తానన్న విద్యార్థి

కూల్ డ్రింకులో మత్తుమందు..

స్పృహ కోల్పోయిన విద్యార్థినిపై అత్యాచారం

నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు



2లో



## రిజర్వేషన్ల వ్యతిరేకులకు సంఘ బహిష్కరణ

- బిసి రిజర్వేషన్లను సవాల్ చేస్తూఎవరైనా కోర్టుకు వెళ్తే ఉద్దండులైన
- న్యాయవాదులను నియమిస్తా
- అండగా నిలిచి రిజర్వేషన్లుకాపాడుకోవాలి
- బిసి రిజర్వేషన్లనుతొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత రాష్ట్ర బిజెపి నేతలదే
- కేంద్రంలోని తెలంగాణమంత్రులు మోడీ మెడలు వంచాలి
- పంచాయతీరాజ్‌లో రిజర్వేషన్లు50శాతం దాటొద్దని చట్టం చేసిందేకెసిఆర్
- తనను కలిసిన బిసినేతలతో సిఎం రేవంత్‌రెడ్డి

# చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

## న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు ఇదే ఛాన్స్

### నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

హైదరాబాద్,**జులై12ప్రజావినికిడి :** యవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..మిగతాది 2లో...




## అనురాగ్ యూనివర్శిటీలో ప్రమాదం

- పోచారం పీఎస్ పరిధిలో ప్రమాదం
- స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలు
- ఇద్దరు కూలీల పరిస్థితి విషమం




# మరోసారి ఢిల్లీకి..!

కేంద్రమంత్రులతో భేటీలు

రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ

ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక

అమరావతి,**జులై12ప్రజావినికిడి :**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, మిగతాది 2లో...



## బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది..



రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది: లక్ష్మణ్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం

గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారన్న లక్ష్మణ్

జనాభా గణాంకాలను బయటపెట్టాలని డిమాండ్

బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కేబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడమంటే బీసీలను మరోసారి మోసగించడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందని... ఆ బిల్లుపై ఏమీ తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రపతి వద్ద 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకొస్తే... ఆ ఆర్డినెన్స్ కి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. జనాభా గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలోని కమిషన్ బాధ్యతలను ఎందుకు సక్రమంగా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్

హైదరాబాద్,**జులై12ప్రజావినికిడి** :తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి.



## ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం

మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టి

యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యం

ప్రధాని ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ మహేంద్రదేవ్‌తో భేటీలో సిఎం

సిజెఐ గవాయ్‌తో మర్యాదపూర్వక భేటీ



# చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయవాదులు, న్యాయ సేవలో ఉన్న



వారు 'ఎవరేం చెబుతున్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండుతుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

## మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

విశాఖపట్టణం,**జులై12ప్రజావినికిడి :**అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

# మరోసారి ఢిల్లీకి..!

(మొదటి పేజీ తరువాయి)

సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.

జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.



# కోల్ కతా ఐఐఎంలో అత్యాచారం... కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అఘాయిత్యం!

## నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు

**జులై12ప్రజావినికిడి :**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్-కలకత్తా (ఐఐఎం-కలకత్తా) విద్యార్థినిపై అదే విద్యాసంస్థకు చెందిన ఓ విద్యార్థి అత్యాచారం చేశాడు. బాయ్స్ హాస్టల్ లో అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు హరిదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయగా, దాని ఆధారంగా నిందితుడిని శనివారం అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ ఘటన వివరాలను పోలీసులు వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం, ఆమె మానసిక సమస్యలు ఎదుర్కొంటోంది. అయితే, మానసిక సమస్యలకు కౌన్సెలింగ్ ఇస్తానని ఆ యువకుడు సదరు బాధితురాలిని తమ హాస్టల్‌కు ఆహ్వానించాడు. అక్కడ ఆమెకు మత్తు కలిపిన పానీయం ఇవ్వడంతో ఆమె స్పృహ కోల్పోయింది. స్పృహలోకి వచ్చిన తర్వాత తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు గుర్తించింది. ఈ విషయం బయటపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని నిందితుడు బెదిరించినట్లు కూడా ఆమె ఆరోపించారు. నిందితుడైన విద్యార్థిని శుక్రవారం రాత్రే అదుపులోకి తీసుకుని, శనివారం లాంఛనంగా అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఇటీవలే కోల్‌కతాలోని ఓ లా కాలేజీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన తర్వాత ఈ సంఘటన వెలుగులోకి రావడం గమనార్హం.

# ఏపీ బీజేపీ చీఫ్ అఖండ్ భారత్ చిత్రపటం బహూకరణ...

**జులై12ప్రజావినికిడి :**

ఇటీవల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన సందర్భంగా ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఇచ్చిన అఖండ్ భారత్ చిత్రపటంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఈరోజు కౌంటర్ ట్వీట్ చేసింది. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు తెలంగాణతో కూడిన అఖండ్ భారత్ చిత్రపటాన్ని మాధవ్ బహూకరించారు. ఈ చర్యతో 'ఎక్స్' వేదికగా జరుగుతున్న విమర్శలకు తెలంగాణ బీజేపీ గట్టిగా బదులిచ్చింది.అఖండ భారతావని యొక్క అమోఘమైన చరిత్రను తెలియజేసే చిత్రపటంలో అభ్యంతరాలు వెతకడం అనేది కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉంటుందని తెలంగాణ బీజేపీ తన ట్వీట్‌లో పేర్కొంది.మాధవ్ ఈరోజు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా రామచంద్రరావును కలిసి అభినందనలు తెలియజేశారని, భారత సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఒక చిత్రపటాన్ని అందజేసి తమ ఆప్యాయతను, సోదర భావాన్ని, తెలంగాణ పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారని ఆ పార్టీ తెలిపింది."తెలుగు ఐక్యతపై రాజకీయ గీతలు గీసేవారు చరిత్ర ముందు లొంగిపోక తప్పదు" అంటూ మాధవ్ తన ట్వీట్‌ను ప్రారంభించారు. ఓట్ల కోసం ఫోటోల్లో గీతలు గీసి, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే వారిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని, తెలంగాణ, ఆంధ్ర ప్రజల మధ్య బంధాన్ని చీల్చే ప్రయత్నాలు వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని ఆయన విమర్శించారు."నేను ఒక జాతీయవాదిని. ఒక గర్వించదగిన తెలుగువాడిని. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాష, సంస్కృతి, గౌరవం కోసం శాసనమండలిలో, శాసనాల్లో చురుకుగా పనిచేశాను. తెలంగాణ పట్ల, ఆ గొప్ప సంస్కృతి పట్ల నాకు ఉన్న ప్రేమ, గౌరవం రాజకీయ విమర్శలకు అతీతం. రజాకార్లను పొగిడే, నిజాం వారసుల ముందు తల వంచిన వారికి, తెలంగాణ ప్రజల హృదయాలలో ప్రతిఫలించే సంస్కృతి, జాతీయత, సమానత్వం అనే విలువలు ఎప్పటికీ అర్థం కావు. నాకు సోదర తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమను, గౌరవాన్ని ఎవరూ తగ్గించలేరు, మార్చలేరు" అని ఆయన స్పష్టం చేశారు.

# ఆదాయంలో అధికభాగం వడ్డీల చెల్లింపులకు ఖర్చు

హైదరాబాద్,**జులై12ప్రజావినికిడి :** వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందని, రుణాలపైన వడ్డీ తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించు కున్నప్పుడే.. అభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ శనివారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్లే అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌తో పాటు-రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు సీఎం వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా సారించామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్నారు. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, మూడు రంగాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలియజేశారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ఆందోళన వ్యక్తం చేశారు. అధికశాతం వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ఇలాంటి విధానం ద్వారానే, సమాఖ్య వ్యవస్థ బలోపేతమవుతుందని, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతోపాటు సేవల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచితమైన అవకాశాలు కల్పిస్తేనే రాష్ట్రానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్, ఆర్‌ఆర్‌ఆర్‌ను ఔటర్‌తో అనుసంధానిస్తూ రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పర్యటనలో ఉన్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి అభినందించారు.

# రిజర్వేషన్ల వ్యతిరేకులకు సంఘ బహిష్కరణ

హైదరాబాద్:**జులై12ప్రజావినికిడి :**

బీజేపీ పాలిత రా ష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినె న్స్ తీసుకువచ్చినందుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ల చైర్మ న్లు, పార్టీ బీసీ నేతలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహే ష్ కుమా ర్ గౌడ్,మంత్రులు కొండా సురేఖ, జూ పల్లి కృష్ణా రావు, ఈరపత్రి అనిల్, మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కులగణన చాలా పకడ్బందీగా చేశామని, వ్యక్తులు స్వయంగా తమ వివరాలను ప్రకటించారని వివరించారు. కులగణన డేటా 100 శాతం డిజిటలైజేషన్ చేశామని, భవిష్యత్తులో ఎవరూ ఛాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటా భద్రపరిచామని చెప్పారు. దేశంలో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్ అని, దేశానికి తెలంగాణ కులగణన రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ కొనియాడారని అన్నారు. బీసీ రిజర్వేషన్ ఫలాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని, ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం**

100 ఏళ్ల బీసీల ఆకాంక్షను రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం అని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆనాడు దళితులు,వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని తెలిపారు. కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారని, రాహుల్ గాంధీ మాట మాకు శిలాశాసనం అని పునరుద్ఘాటించారు. నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత తదని, పీసీసీ అధ్యక్షుడిదని స్పష్టం చేశారు.

కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాదిలో పూర్తి పారదర్శకంగా ,పక్కా గా కులగణన పూర్తి చేశామని అన్నారు. ఫిబ్రవరి 4ని సామాజిక న్యాయ దినోత్సవం గా



ప్రకటించుకున్నామని, అసెంబ్లీతో పాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించామని, అందరి అభిప్రాయాలను తీసుకున్నామన్నారు. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ మోడల్ లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారని, కులగణనకు తాము వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలనిజంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు16 పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026 లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందని, తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసిందని అన్నారు.

**చిత్తశుద్ధి లేనిది బీజేపీకే**

బీసీ రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారని, చిత్తశుద్ధి లేనిది బీజేపీకి అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ చేర్చి చట్టబద్దత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య దీనిని సాధించాలని కోరారు. మోడీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడినని, ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలన్నారు. బీజేపీ నాయకులు వాళ్ల నిబద్ధతను చూపించాలని, రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా తాను సిద్ధమన్నారు. ఏం చేయాలో చెప్పండి..అర్ధరాత్రి కూడా మంత్రి వర్గం సమావేశం ఏర్పాటు చేస్తానని, రిజర్వేషన్ల విషయంలో తనను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదన్నారు.

**నా నిబద్ధతను ప్రశ్నించలేరు**

నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశామన్నారు. యాభై శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసిందరన్నారు. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారని, కేసీఆర్ ఇప్పుడు వాళ్లను తమ పైకి ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ఆ చట్టంలో పేర్కొన్న యాభై శాతంనిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తానేనని, తనకు తోడుగా రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలని కోరారు. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను వాదనల కోసం నియమిస్తానని చెప్పారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్ళని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పైన కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయం అని, 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలని సీఎం అన్నారు.

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహర బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

# అనురాగ్ యూనివర్శిటీలో ప్రమాదం

హైదరాబాద్:**జులై12ప్రజావినికిడి :**

బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్శిటీలో ఈ ఉదయం ప్రమాదం జరిగింది. స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలయ్యాయి. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడ్డ కూలీలను హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు కూలీల పరిస్థితి విషమంగా ఉంది. వీరు ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. యూనివర్శిటీ సిబ్బంది మీడియాను కూడా లోపలకు అనుమతించలేదు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఆసుపత్రికి చేరుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 13 జులై 2025

# సెప్టెంబర్ లో జైపూర్ లో
# ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు..

### జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలి... ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ డిమాండ్..



**ప్రజావినికిడి (కుత్బుల్లాపూర్):** దేశవ్యాప్తంగా జర్నలిస్టులసమస్యలపై పోరాడుతున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ రెండవ వారంలో రాజస్థాన్ లోని జైపూర్ లో నిర్వహించాలని ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. మీడియా సంస్థల వివాదాలు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించింది. దేశవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ పై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో మీడియా కమీషన్ కు అధికారాలు కల్పించాలని సమావేశం కోరింది. శనివారం ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ లో జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు దివంగత కే.విక్రమ్రావు మరణం కారణంగా ఐఎఫ్ డబ్ల్యూజే లో ఏర్పడిన అధ్యక్ష స్థానాన్నిభర్తీ చేయడానికి త్వరలో ఎన్నికల ప్రక్రియకు వెళ్లాలని వర్కింగ్ కమిటీ సమావేశం నిర్ణయించింది. యూనియన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారిని నియమించి ఫెడరేషన్ నియమావళి ప్రకారం నూతన కార్యనిర్వాహక వర్గాన్ని వర్కింగ్ కమిటీని,జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఫెడరేషన్ లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా సమావేశం అభిప్రాయపడింది. తన జీవితకాలంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు కే. విక్రమరావు చేసిన కృషిని సమావేశం కొనియాడింది. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు.కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ లు, జర్నలిస్టుల రక్షణ చట్టం,జాతీయ పెన్షన్ స్కీం తదితర అంశాలపై చర్చించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షులు గోపాల్ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్,పి. పరమేశ్వర రావు, కార్యదర్శులు విశ్వదేవ్ రావు,పులిపలుపుల ఆనందం, శాంతకుమారి, కోశాధికారి రజత్ కే మిశ్రా,వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య, ఎల్గొయి ప్రభాకర్, సల్మాన్ ఖాన్,హసీబ్ సిద్దిఖి,సుధీర్ మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన
# రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నిక..

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.. -రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఘనంగా సన్మానించిన శ్రీవర్ధన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రెండు తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు ఎన్.రామ్ చందర్ రావు పివిఎం మాధవ్ ను మరోసారి హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భముగా శ్రీవర్ధన్ రెడ్డి అనేక సంవత్సరాల నుండి రామ్ చందర్ రావు తో వారికున్న ఏబీవీపీ లో బీజేపీ లో అనుబంధాన్ని, మాధవ్ తో ఏబీవీపీ లో సమకాలీకులుగా పనిచేసిన సందర్భం,శ్రీవర్ధన్ ఆంధ్రలో ప్రకాశం జిల్లా లో ఏబీవీపీ ఫుల్ టైమర్ గా పనిచేస్తున్న సందర్భము,మాధవ్ తో వ్యక్తి గతంగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాం చందర్ రావు మాధవ్ గతం లో ఏబీవీపీ నుండి కూడా ఎంతో కష్టపడి పని చేసిన నాయకులని,ఎన్ని వడిదుడుకులు వచ్చినా సంఘ విద్రోహ శక్తులతో పోరాడి పజాతీయవాద సిద్ధాంతం కోసం పని చేసిన నాయకులని ఈ సారి అధ్యక్ష ఎన్నిక కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపిందని అన్నారు.బిజెపి అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, కష్టపడి పని చేసే నాయకులను బిజెపి గుర్తిస్తుందని అన్నారు.

ఇరు నాయకుల నాయకత్వం లో రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీ బలోపేతం అవుతుందని, అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.

# సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండేది తక్కువ..ఢిల్లీలో ఎక్కువ..

### సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదు.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు.చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్ళికి లక్ష నగదుతో పాటు తులం బంగారం అన్నారని.. ఈ 18 నెలలలో ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు.సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారని అని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్లో అంబులెన్సులలో కనీసం డీజిల్ పోసే పరిస్థితి లేదని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు.రేషన్ షాప్ల్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే అని నిరూపిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్కు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు.ఫ్రీ బస్సు పేరున గ్రామాలకు బస్సులు తగ్గించారని ఫైర్ అయ్యారు.ఈ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాదని.. వెంటపడి పని చేయించుకోవాలని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు.

## మొగిలిగిద్ద గ్రామంలో 50 లక్షలతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు..

### ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఎమ్మెల్యేను సన్మానించిన మొగలిగిద్ద మైనారిటీ నాయకులు గ్రామస్తులు..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోనీ మొగిలిగిద్ద గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొగలిగిద్ద గ్రామంలో మైనారిటీ జనాభా ఎక్కువ ఉన్నందున మైనార్టీ లకు కమ్యూనిటీ హాల్ (షాది ఖానా) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసిన వెంటనే మొగలిగిద్ద గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు అయిన నేపథ్యంలో ప్రొసీడింగ్ ను మొగిలిగిద్ద నాయకులకు అందజేశారు.ఈ సందర్భంగా మొగిలిగిద్ద మైనార్టీ నాయకులు వీర్లపల్లి శంకర్ గారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, మైనారిటీ నాయకులు మాలిభాయ్,రావుఫ్ బాయ్,పాషా భాయ్, హాజి భాయ్,లతీఫ్ భాయ్, ఖలీల్,బబ్లు, షాబీర్,ఫాజిల్, అమిర్, సమీర్, తబ్రేజ్,అంబటి రంజిత్,బ రత్,కుమార్, లడ్డు తదితర మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# శ్రీఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ లో
# వనమహోత్సవ వేడుకలు..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** వనమహోత్సవం పర్యావరణ పరిరక్షణకు ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించబడే ఉత్సవం.2024 మరియు 2025 సంవత్సరాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా వృక్షారోపణకు పెద్దపీట వేసి, "హరిత హారం" "ఒక విద్యార్థి-ఒక మొక్క" వంటి పర్యావరణ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు.ఈ కార్యక్రమాలకు స్ఫూర్తిగా,శ్రీఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అదేవిధంగాఉపాధ్యాయులు కలసి వనమహోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటటం, పర్యావరణంపై చైతన్యాన్ని కలిగించే ప్రసంగాలు,అలాగే పాటలతో ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు."వృక్షో రక్షతి రక్షితః" నినాదంతో విద్యార్థులు పాఠశాల చుట్టూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే ర్యాలీను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు "గ్రీన్ తెలంగాణ "లక్ష్యానికి తోడ్పడే సందేశాన్ని సమాజానికి పంపించారు.ఈ కార్యక్రమం లో శ్రీఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి,వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# జీడిమెట్లవిలేజ్ లో సీఎం రేవంత్ రెడ్డి
# చిత్రపటానికి పాలాభిషేకం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** 132 జీడిమెట్ల డివిజన్ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించినక్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ కొత్త కాపు శివసేనా రెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి,ఖత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మత్ రెడ్డి మరియు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో శనివారం ఎన్ హెచ్ 44 జీడిమెట్ల విలేజ్ గాంధీ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈకార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోరిగే బాలప్ప, పిట్ల ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి,రంగయ్య,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సుజాత యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ లక్ష్మిగారు,బేకు పల్లవి, నాగమ్మ,సిహెచ్ లక్ష్మి,రేవతి,భవాని, నవీన్ గౌడ్,ఉద్దమర్రి మురళి,సంతోష్ చారి, యాదగిరి చారి, ఆదిత్య,గొరిగే అంజయ్య,కావలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి
## దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### దేవాలయానికి "మేళతాళం" పరికరాన్ని బహుకరించిన అనుమారి వేణుగోపాల్
### దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణంలోని ఈశ్వర్ కాలనీకి చెందిన అనుమారి వేణుగోపాల్ అనే భక్తుడు దేవాలయానికి నూతన మేళ తాళం పరికరాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా మేళ తాళం బహుకరించిన భక్తుడిని దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భగవంతునికి హారతి ఇచ్చే సమయంలో ఈ మేళ తాళం వినియోగిస్తారు. భక్తులు భగవంతునిపై విశ్వాసంతో ప్రార్థనలు చేసి తమ కోరికలు నెరవేరిన తర్వాత తమకు తోచిన కానుకలు విరాళంగా అందజేయడం ఎంతో సంతోషకరమని అన్నారు.దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న జాతరకు భక్తులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణపార్టీలు మా బీసీలకు ఎప్పటికైనా కిరాయి ఇండ్లే

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం.. కొత్త పార్టీపై తీన్మార్ మల్లన్న సంచలన ప్రకటన..

## కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓ గుర్తు ఉన్నట్లే త్వరలోనే బీసీలకు కూడా ఓ గుర్తు రాబోతుంది..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** అగ్రవర్ణపార్టీలు మా బీసీలకు ఎప్పటికైనా కిరాయి ఇండ్లేనని అతి త్వరలోనే మా బీసీ పార్టీ రాబోతున్నదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓ గుర్తు ఉన్నట్లే త్వరలోనే బీసీలకు కూడా ఓ గుర్తు రాబోతున్నదని అప్పుడు మా బీసీ ఓట్లు బీసీలకేనని చెప్పారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జేఏసీ పోటీ చేయబోతున్నదని బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి గెలిపించుకోవాలన్నారు.ఇవాళ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో పర్యటించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన బీసీ కార్యక్రమంలో మాట్లాడుతూ,ఈ రాష్ట్రంలోని బీసీలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ బిడ్డల చేయిపట్టుకుని తెలంగాణలో బీసీలం అధికారంలోకి రాబోతున్నామని 2028లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండబోతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అనే బెల్లాన్ని మోచేతికి పెట్టి నాకించే ప్రయత్నం చేస్తున్నారని..బీసీ బిడ్డ తల్లి కడుపున పుట్టిన బిడ్డగా ఇవాళ చెప్తున్నాను మమ్మల్ని ఇన్నాళ్లు మోసం చేసిన అగ్రవర్ణ పార్టీలను గోల్కొండ కోట వరకు దేకియ్యకపోతే తన పేరు తీన్మార్ మల్లన్న కాదని సవాల్ విసిరారు.

**జానారెడ్డి నీ బిడ్డలమీద ఒట్టేసి చెప్పగలవా?**

బీసీ కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయంలో చర్చ జరిగింది.ఆ మీటింగ్ కు నేను కూడా హాజరయ్యారు. ఆ మీటింగ్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎగ్గొడదామని చెప్పారు.నేను అక్కడే ఉన్నారు.ఈ మాట జానారెడ్డి అన్నారో లేదో తన ఇద్దరు బిడ్డల మీద ఒట్టేసి చెప్పాలని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు.నేను నా బిడ్డల మీద ఒట్టేస్తానని సవాల్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఎగ్గొడదామని జానారెడ్డి చూస్తే నేను మా రిజర్వేషన్లు ఎట్లా ఎగ్గొడతావ్ బిడ్డా అని ప్రశ్నిస్తున్నానన్నారు. తీన్మార్ మల్లన్న ఒంటరి కాదని మల్లన్న వెనుక గ్రామ గ్రామాల బీసీ బిడ్డల అండ ఉందన్నారు.ఈ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ బిడ్డలను వెలివేసిన గ్రామాలు ఉన్నాయి కానీ ఎక్కడన్న రెడ్లను వెలివేశారా? కానీ తీన్మార్ మల్లన్న ఒక్కడే మీ ఓట్లు మాకు వద్దు అని వెలివేశాడని చెప్పారు.30-40 ఏళ్లుగా బీసీ ఉద్యమాల్లో ఎక్కడైనా ఈ చర్చ జరగలేదు. తీన్మార్ మల్లన్న బయటకువచ్చి మాట్లాడుడు మొదలు పెట్టగానే తెలంగాణ రాష్ట్రం అంతా కుతకత ఉడుకుతోందని బీసీ బిడ్డలంతా చైతన్యవంతమవుతున్నారన్నారు.వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీసీలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ముదిరాజులు బీసీ ఉద్యమానికి పెద్దన్నపాత్ర వహించాలన్నారు. రాష్ట్రంలో బీసీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రతి బీసీ ఇంటికి రెండెకరాల భూమి పట్టా పత్రాన్ని అందివ్వబోతున్నామని ప్రకటించారు. పీవీ నర్సింహారావు తీసుకువచ్చిన ల్యాండ్ సీలింగ్ ఫైల్ ను మళ్లీ కదిలించబోతున్నాం. మా పేద వర్గాల ప్రజలకు ఇంటికి రెండెకరాల భూమి పంచే అవకాశం ఉందన్నారు.

**కవితకు ఏం సంబంధం?:**

బీసీల రిజర్వేషన్లకు జాగృతి అధ్యక్షురాలు కవితకు ఏం సంబంధం అని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు.రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆర్డినెన్స్ ఇస్తామంటే ఎమ్మెల్సీ కవిత రంగులు పూసుకుని సంబరాలు చేసుకుంటోందని ఆమె తీరు దున్నపోతు ఈనితే దుడ్డెను కట్టేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీలకు రిజర్వేషన్లు వస్తే కవితకు ఏం సంబంధం మీకు బీసీలతో కంచం పొత్తు ఉందా అని ప్రశ్నించారు.బీసీలకు నిజంగానే 42 శాతం రిజర్వేషన్లు వస్తే మా ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ బిడ్డలు పండగ చేసుకోవాలి కానీ మీరు పండగచేసుకోవడం ఏంటో మాకు అర్థం కావడం లేదన్నారు. 70 ఏళ్లకు పైగా మమ్మల్ని దొక్కి చిత్రహింసలకు గురి చేసి ఈ భూమ్మిద మీకు కూడే లేదని వెళ్లగొట్టిన మీ జాతి పండగచేసుకోవడం ఏందో మాకర్థం కాలేదన్నారు.కవిత తీరు చూసిన వాళ్లంతా నవ్వుకుంటున్నారని బీసీలకు ఈమెకేమని సంబంధం అనుకుంటున్నారన్నారు.

**హాట్ టాపిక్ గా మల్లన్న బీసీ ప్రమాణం:**

ఈ సందర్భంగా సభకు హాజరైన వారితో తీన్మార్ మల్లన్న ప్రమాణం చేయించడం హాట్ టాపిక్ గా మారింది.'తెలంగాణ రాష్ట్రంలో బీసీలమైన మేము మన ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సోదరులను కలుపుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నిలబడితే బీసీ అభ్యర్థికి తప్ప ఓసి అభ్యర్థికి ఓటు వేయనని నా సోదరులైన ఎస్సీ,ఎస్టీ రిజర్వుడ్ స్థానాల్లో వారికి మాత్రమే ఓటు వేస్తామని బీసీ తల్లి పాలు తాగిన బిడ్డగా ప్రమాణం చేస్తున్నాను' అంటూ సభికుల చేత ప్రమాణం చేయించారు.

## పటాన్‌చెరు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకులతో సమావేశమైన కాట సుధారాణి..





**ప్రజావినికిడి,(సంగారెడ్డి):** సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ అధ్యక్షతన, పటాన్‌చెరు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకులతో వారి నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని,అందుకు గ్రామ,మండల,బ్లాక్ స్థాయిల్లో మహిళా కాంగ్రెస్ కమిటీలను వేగంగా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని,ఇది వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే దిశగా తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,యువకులు,వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నిశనివారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరుగుతున్న బోనాల పండుగ ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు.

## జాతీయ బీసీ సేన షాద్ నగర్ ఆధ్వర్యంలో ఆర్.కృష్ణయ్య చిత్రపటానికి పాలాభిషేకం..



ప్రజావినికిడి,(షాద్ నగర్): బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నాయకత్వాన్ని గౌరవిస్తూ,శనివారం రోజు మధ్యాహ్నం షాద్ నగర్ ఎండిఓ కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న ఆదేశాల మేరకు,అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు శ్రీ కత్తి చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన బీసీ సేన నాయకులు,గత కొద్ది రోజులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న మార్గదర్శకత్వంలో షాద్ నగర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమం ద్వారా 42% బీసీ రిజర్వేషన్ల సాధనకు గట్టి పునాది వేసినట్టు పేర్కొన్నారు.ఈ ఉద్యమ ఫలితంగా బీసీ వర్గాలకు న్యాయం జరగడంతో, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన మహిళ నాయకురాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుల హేమాజీపూర్ గ్రామాల మధ్యన

# శిథిలావస్థలో బ్రిడ్జి..

### ఏ క్షణమైన బ్రిడ్జి కూలవచ్చు -పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు..

### కనీస మరమ్మత్తులకు సైతం నోచుకోని వైనం.. ఈ బ్రిడ్జ్ ఆర్ అండ్ బి అధికారి కంటపడేనా..?

### ఎప్పుడు కూలిపోతుందోనని భయం గుప్పిట్లో ప్రయాణం.. కొత్త వంతెన నిర్మించాలని బూర్గుల హేమాజీపూర్ గ్రామస్థులు వేడుకోలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు ప్రధాన రహదారులు గ్రామాల్లో లింకు రోడ్లతో పురాతన కాలం నాటి వంతెన శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి.ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ఆర్అండ్ బి శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు గొప్ప మంటున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని బూర్గుల వయా హేమాజీపూర్ గ్రామాల మధ్య వెళ్లే బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. బ్రిడ్జ్ కింద రాళ్లు కూడా కూలిపోతున్నాయి.ఏ క్షణాన ఆయన ఈ బ్రిడ్జి కూలిపోవచ్చు.ఈ గ్రామాల మధ్య రాకపోకలు కొనసాగించే ప్రజలు నిత్యం బస్సులు ఇతర ప్రైవేట్ వాహనాల ద్వారా వెళుతుంటారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్న పరిస్థితి. నిత్యం రద్దిగా ఉండే ఈ వంతెనపై వాహనాలు వెళ్లడంతో షాద్ నగర్ నుండి బూర్గుల వయా హేమాజీపూర్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సులు నిత్యం ప్రయాణిస్తుంటాయి. అలాగే ప్రైవేట్ స్కూల్ల బస్సులు ద్విచక్ర వాహనాల పెద్ద పెద్ద వాహనాల కూడా అధిక సంఖ్యలో ఈ వంతెన పై రాకపోకలు కొనసాగిస్తుంటాయి. గత సంవత్సరంలో ఏడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు బ్రిడ్జ్ సగం కూలిపోయి ఒక వైపు ఒరిగి ఉంది. మరియు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఇది ఏ క్షణంలో కూలి పోతుందో అని గ్రామస్థులు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.ఈ సమస్య పై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఈ వంతెన వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఈ వంతెన ఇప్పటికే సగం విరిగినప్పటికీ పునర్నిర్మాణం చేపట్టే చర్యలు మాత్రం శూన్యం.ఈ ప్రధాన రహదారిలో వాహనాలు రాకపోకలకు ప్రమాద నెలకొనే పరిస్థితి ఉందని ఆయా గ్రామల ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది కనుక కూలిపోతే ప్రాణ నష్టం జరిగే పరిస్థితి నెలకొని ఉంది.కావున ఆయా గ్రామాల ప్రజలకు రోడ్డు మార్గం సరిగ్గ లేక చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి..ఆయా గ్రామాల ప్రజలకు ఈ రోడ్డే ప్రధాన రోడ్డు ఈ రోడ్డు తప్ప వెళ్ళడానికి వేరే మార్గం మాత్రం లేదు..ఈ రోడ్డుపై రాత్రి సమయాల్లో కూడా ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు.ఏళ్ళ నాటి క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకొని రహదారిలో వెళ్లే వాహనాలకు రాకపోకలకు ప్రమాదకరంగా మారిందని ఈ బ్రిడ్జ్ సగం కూలిపోగా మిగిలిన సగ భాగం కూలెందుకు సిద్ధంగా ఉందని అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి వంతెన నిర్మాణ తక్షణ చర్యలు చేపట్టాలని ఇరు గ్రామల ప్రజలు వాహన దారులు పరిసర గ్రామల ప్రజలు కోరుతున్నారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ బ్రిడ్జ్ నిర్మాణం విషయంలో చొరవ తీసుకోవాలని జనాలు కోరుతున్నారు.

# సామాజిక విప్లవానికి నాంది

### బిసిల చిరకాల కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి..

### బీసీలకు 42% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు చరిత్రాత్మక నిర్ణయం..

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిశెట్టి కర్ణకర్..



షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ తిప్పిశెట్టికర్ణకర్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బిసిల చిరకాల కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి గారికి, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు,బీసీ సంక్షేమ %ఉ% రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిశెట్టి కర్ణకర్ ధన్య వాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు బృందానికి శుభాకాంక్షలు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు పార్టీలకు సంబంధించింది కాదు సమానత్వానికి సంబందించిన విషయం అని కర్ణకర్ అన్నారు
విద్య, ఉద్యోగాలతో పాటు..స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు ఈ మేరకు రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులను ఈ ఏడా మార్చిలో శాసనసభ ఆమోదించింది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశంపై హైకోర్టు కూడా నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటన్నింటిపై చర్చించిన మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి,పార్టీ తరపున టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ వ్యూహాత్మకంగా,సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

# గడ్డం శేఖర్ యాదవ్.. సంజయ్ యాదవ్..

## టీపీసీసీ ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్..





**ప్రజావినికిడి, (శంషాబాద్):జులై 12, ?**
శంషాబాద్ మండల మున్సిపల్ అంబేద్కర్ విగ్రహం వద్ద శంషాబాద్ మండల్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఎస్సీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్, నరేందర్ మాట్లాడుతూ,బీసీలకు 42% రిజర్వేషన్ చేయడం చరిత్రలో ఒక ముఖ్య అధ్యయంగా మిగిలిపోతుంది అన్నారు.ఇందుకోసం సమర్థత గల నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ఆయన సహచర మంత్రివర్యులు చేసిన కృషి ఎంతో ఉందని కొనియాడారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోటీ చేసి సర్పంచ్ ఎంపీటీసీ వార్డు మెంబర్ తదితర పదవులను గెలవాలని ఆయన ఆకాంక్షించారు . స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడంతో మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటెస్టడ్ జడ్పిటిసి గడ్డం విజయ్ శేఖర్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్,సులోచన, కౌన్సలర్ బండి శ్రీకాంత్,అంజన్న, లింగం యాదవ్, మక్కూరు శ్రీకాంత్ యాదవ్,తాజ్ బాబా, రమేశ్ యాదవ్, జగన్నాధం,నజీర్ భాయ్,నర్సింగ్ రావు రవీందర్ నాయక్, శ్రీధర్,రవి నాయక్ గన్ని భాయ్ ఉమా అన్న చందు యాదవ్, అఫ్రోజ్,గజ్జెల కృష్ణ ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,జ్ఞొన్నాడ రఘు,బిర్లా కృష్ణ, యాదయ్య,సత్యం ముదిరాజ్,లింగం గౌడ్,నిరటి నరసింహ, ప్రవీణ్,సురేందర్, సిద్ధులు,కుమార్,శేఖర్ దేవేందర్ రాకేష్ ప్రభాకర్ పాండు,నగేశ్, శ్రీనాథ్,ఇమ్రాన్,ప్రభు, సందీప్,మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్ పరిధిలోని కాలనీల

# సమస్యలు తెలుసుకున్న ఈటల రాజేందర్..

**ప్రజావినికిడి,(నాగోల్):**
శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టోన్ పార్క్ లోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ కాలనీల సమస్యలను చెప్పడానికి ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథి గా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ వారితోపాటు నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వారితో పాటు మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహ రెడ్డి కార్పొరేటర్లు ప్రేమ్ పవన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి గాయకుడు నల్లగొండ గద్దర్ ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెలరాజేందర్ మాట్లాడుతూ, అభివృద్ధి అనేది రాజకీయాలకు అతీతంగా చేయడం మన బాధ్యత అని సూచన చేయడం జరిగింది రానున్న రోజుల్లో



మల్కాజిగిరి పార్లమెంట్ లోని అన్ని డివిజన్లో కూడా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుంది.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసే బాధ్యత తమదని తెలియజేయడం జరిగింది.
కాలనీవాసులు చెప్పిన ప్రతి సమస్యను పరిష్కార మార్గం చూపుతానని వారికి తెలియజేయడం జరిగింది కాలనీలో చాలా సమస్యలు ఉంటాయి వాటిని



పరిష్కరించడానికి ప్రభుత్వం తరఫున మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు..జనరల్ సెక్రెటరీ లు బిజెపి నాయకులు సిద్ధల ఐలయ్య,ఫంగ శ్యామ్ కుమార్ సంజీవ రెడ్డి,పద్మ రెడ్డి,వినోద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మునీందర్,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కన్నా యాదవ్,నరేష్ యాదవ్,సంతోష్ కుమార్,రాము, అరవింద్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపిదే విజయం

## రచ్చ శ్రీనివాస్

**ప్రజావినికిడి, (భువనగిరి):**
భారతీయ జనతా పార్టీ యాదగిరి గుట్ట మండల పార్టీ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ అధ్యక్షతన శక్తి కేంద్రం ఇంచార్జ్ ఏలూరి సత్యనారాయణ ఆద్వర్యంలో మహబూబ్ పేట. మల్రిగూడెం చొల్లేరు, ఎంపీటీసీ పరిధిలో మోదీ 11 సంవత్సరాల అభివృధి పథకాలు డోర్ టు డోర్ కరపత్రాలు పంపిణీ చేస్తూ పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట కౌన్సిల్ మెంబర్ రచ్చ.శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో బలమైన పార్టీ బిజెపి ఇప్పటికే 8 మంది ఎంపీలతో, 8 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తెలంగాణలో పటిష్టంగా ఉన్నాయని స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తన సత్తా చూపుతోందని అన్నారు. ప్రపంచంలోనే కోట్లాదిమంది సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ.ఇకపై ఎవరు ఊహించిన విధంగా ఓటింగ్ శాతం పెరిగే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఒకవైపు బిఆర్ఎస్ పార్టీ వాళ్లు బిజెపి కాంగ్రెస్ ములాఖత్ అయిందని, మరొకవైపు కాంగ్రెస్ పార్టీ వాళ్లు బిజెపి బిఆర్ఎస్ మూలాఖత్ అయిందని చెప్పుకొని అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారు, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అంటే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని,అటు బీఆర్ఎస్




పదేళ్ల పరిపాలనలో,ఇటు 20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడం తప్పితే ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని రచ్చ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గుచూపి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం ఒకవైపు సామాన్య ప్రజానీకం, మరొకవైపు మేధావి వర్గం కూడా భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులయ్యారనడానికి ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలే నిదర్శనమని అన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి ఎన్ని నిధులు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాలలో ఏయే పనుల జరుగుతున్నాయి. రోడ్లు స్ట్రీట్ లైట్లు స్మశాన వాటికలు ఉచిత రేషన్ బియ్యం ఉజ్వల పథకం కింద పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ లు ఉపాధి హామీ పనులు ఇలా గ్రామాలలో అనేక పనులు జరుగుతున్నాయని వివరించారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇస్తాను అన్న 6 గ్యారెంటీలు అమలు చేయకుండా 420 హామీలు ఇచ్చి మహిళలకు స్కూటీ ఇస్తానని కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తాను, వికలాంగులకు 4000 పెన్షన్,మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నాడు.ఇలా అమలు చేయడం సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నాడు అని చెప్పి వివరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంధమల్ల మహేష్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ నారాయణ,కార్యదర్శి చింతల సునీత ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు దొమ్మాట.రాజు,బూత్ అధ్యక్షులు చింతల.శ్యామ్, అంగడి.స్వామి, కొక్కలకొండ రాజు, వెంకటేష్ రాజు, గుంటుపల్లి మహేశ్వరి, యాదగిరి గుట్ట మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్‌కి ఒక న్యాయం ...

# విజయ్ దేవరకొండకి ఇంకొకదేంటి?

### గిరిజనుల ఆవేదన వ్యక్తం చేస్తున్న యువనేత ఆకాష్ నాయక్

### ట్రైబల్స్‌పై చేసిన వ్యాఖ్యలపై చర్యలు ఎందుకు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గిరిజన సంఘాలు




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినా ఇప్పటికీ అతడిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.ఈ మేరకు గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ..సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఒక న్యాయం,విజయ్ దేవరకొండకి ఇంకొక న్యాయమా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ట్రైబల్ కమ్యూనిటీని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చిన వ్యక్తిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం దారుణం.కేవలం నామమాత్రంగా కేసు నమోదు చేసి ఊరుకున్న ప్రభుత్వం ఏ సంకేతాలు ఇస్తోంది? అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విజయ్ దేవరకొండను తక్షణమే అరెస్ట్ చేసి,గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని,పోలీస్ శాఖను గిరిజన యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.బాధిత గిరిజన సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సంతోష్ నాయక్,ఆకాష్ చౌవన్,ప్రకాష్ నాయక్ ,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం

# జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభు

### ప్రభును ఘనంగా సన్మానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మండల కార్యదర్శి నర్రగిరి..

**ప్రజావినికిడి,(శంషాబాద్):**భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశంలో శంషాబాద్ పట్టణానికి చెందిన అన్యపు ప్రభు ముదిరాజు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ప్రభువును నేడు శంషాబాద్ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఇతర నాయకులు సన్మానించారు ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ, శంషాబాద్ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నది భవన నిర్మాణ కార్మికులు సంఖ్య గణనీయంగా తిరుగుతున్న నేపథ్యంలో అన్యపు ప్రభు జిల్లా అధ్యక్షుడు



కావడం గర్వకారణమని కష్టపడి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు మరెన్నో పదవులను పొందడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లేష్ జిల్లా సీనియర్ నాయకులు శంకరయ్య బాబురావు రాజేందర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్, అరుణ్ కుమార్ గిలక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

## నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..

**ప్రజావినికిడి, (నాగోల్):**శనివారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ పార్క్ లోని 10 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ తోపాటు కాలనీ ప్రెసిడెంట్ రమేష్ వారితోపాటు జనరల్ సెక్రెటరీ కమిటి



సభ్యులు కాలనీవాసులు పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిజెపి నాయకులు సిద్దాల ఐలయ్య,పంగ శ్యామ్ కుమార్,సంజీవరెడ్డి నరేందర్ రెడ్డి,మునీందర్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కన్నా యాదవ్,సంతోష్ కుమార్,నరేష్ యాదవ్, రాము,అరవింద్ వినోద్ పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ డివిజన్ పరిధిలోని సౌత్ ఎండ్ పార్క్ కాలనీ నందు నూతనంగా నెలకొల్పిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఎప్పుడు చదువులతో కుస్తీ పడే యువత మానసిక పునరుత్తేజానికి వ్యాయామం అవసరం.ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి.చిరంజీవి కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తితిదే తోడ్పాటునివ్వాలి..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** దేశ వ్యాప్తంగా చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్య మున్న పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తిరుమల తిరుపతి దేవస్థానం తోడ్పాటు అందించాలని అఖిల భారత పురాతన ఆలయాల పునరుద్ధరణ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై శనివారం ట్రస్ట్ చైర్మన్ ఆర్కే జైన్, ట్రస్టీలు జస్మత్ పటేల్, రితీష్ జాగిర్దార్, ఉమేష్ శర్మ,వెంకటేష్ గుప్త తదితరులు తితిదే చైర్మన్ బీఆర్ నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మెన్ మీరు చేసే ధార్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానన్నారు. భారతీయ సంస్కృతిపై ఇలాంటి ఆలోచనలు రావడం కొందరికే ఉంటుందని కొనియాడారు. మీ ట్రస్ట్ ద్వారా ఆలయ పునరుద్ధరణపై అభినందనలు వ్యక్తం చేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభువును సన్మానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.. శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి..



**ప్రజావినికిడి, (శంషాబాద్):జులై 12,** భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశంలో శంషాబాద్ పట్టణానికి చెందిన అన్యపు ప్రభు ముదిరాజు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రభువును నేడు శంషాబాద్ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఇతర నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ, శంషాబాద్ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నది భవన నిర్మాణ కార్మికులు సంఖ్య గణనీయంగా తిరుగుతున్న నేపథ్యంలో అన్యపు ప్రభు జిల్లా అధ్యక్షుడు కావడం గర్వకారణమని కష్టపడి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు మరెన్నో పదవులను పొందడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. సన్మాన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లేష్ జిల్లా సీనియర్ నాయకులు శంకరయ్య, బాబురావు,రాజేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, అరుణ్ కుమార్ గిలక రాజు తదితరులు పాల్గొన్నారు.



# "గో గో కార్ డిటైలర్స్" షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**ప్రజావినికిడి,(బాలాపూర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మారుతి నగర్, పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "గో గో కార్ డిటైలర్స్" షోరూమ్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు.

ఈ ప్రారంభ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, రామిడి రామిరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.







# బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించాలి

## భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్

హైదరాబాద్**జులై 12 ప్రజావినికిడి,** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం హడావుడి చూస్తుంటే బీసీలను మోసం చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆర్డినెన్సు తీసుకురాకుండానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించడం లేదని అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇచ్చిన మాట మీద నిలబడలేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు మతపరమైన అంశాన్ని జోడించారు. మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగం, సుప్రీం కోర్టు అంగీకరించవు. శాసనసభ సమావేశాలు ఏర్పాటు- చేసి.. బీసీ రిజర్వేషన్ ఏ విధంగా అమలుచేస్తారో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా.. బీసీలకు అన్యాయం జరగకుండా.. ఇచ్చిన మాటకు కట్టు-బడి ఉండాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# కాళేశ్వరంపై కావాలనే దు ష్ప్రచారం

## మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

సిద్దిపేట **జులై12ప్రజావినికిడి :** కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్ధిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# సీతారామ ప్రాజక్టు నీటి విడుదల

## మోటర్‌కు స్విచ్ ఆన్ చేసిన మంత్రిఉత్తమ్

హైదరాబాద్:**జులై12ప్రజావినికిడి :** గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టుకు తరలించేందుకు శనివారం సీతారామ ప్రాజెక్టులో భాగంగా అశ్వాపురం మండలం కొత్తూరు వద్ద ఏర్పాటు-చేసిన ఎత్తిపోతల నుంచి ఒక మోటారు ఆన్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటపడి సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను తరలించే పనులను పూర్తిచేశారు. ప్రస్తుతం గోదావరికి వరద ఉధృతంగా వస్తోంది. మరో వైపు పాలేరు వద్ద అండర్ టన్నెల్ గత ఏడాది కూలిపోయింది.. దీంతో సాగర్ జలాలు ఖమ్మం జిల్లాలోని పంటపొలాలకు విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. మరో పదిరోజులు వరకు నీరు రాని పరిస్థితి. దీనివల్ల తల్లాడ, కల్లూరు మేజర్ల కింద పొలాలు ఎండిపోతున్నాయి.. దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీతారామ ప్రాజెక్టు కింద కొత్తూరు వద్ద ఏర్పాటు- చేసిన మోటార్లలో ఒక దానిని శనివారం ఆన్ చేశారు. దీనివల్ల గోదావరి జలాలు ఏన్కూరు వద్ద సాగర్ కాలువలో ప్రవేశించి తల్లాడ, కల్లూరు మేజర్ల కింద ఉన్న సుమారు 30వేల ఎకరాల్లో ఉన్న వరిపంటను రక్షించేందుకు అవకాశం ఉంది. సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోయినప్పటికీ అవకాశం ఉన్న మేరకు మోటార్లు బిగించి ఖమ్మం జిల్లా రైతును ఆదుకోవడంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి అభినందనీయమని రైతులు తెలిపారు.

--------------

# వాణిజ్య పంటలతో లాభాలు గడించాలి

## రైతులకు మంత్రి తుమ్మల సూచనలు

ఖమ్మం**జులై12ప్రజావినికిడి :** ఆదాయం వచ్చే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ప్రధానంగా వాణిజ్య పంటలతో లాభాలు గడించాలని అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్వహించిన 'మెగా ఆయిల్ పామ్ ఎ÷-లాంటేషన్ డ్రైవ్' ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆయిల్ పామ్ సాగు విషయంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలన్నారు. రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. భూసేకరణ పక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా వక్క మొక్కలు నాటామని తెలిపారు. మే నెలలో కురిసిన వర్షాలతో పంటసాగు ప్రారంభించిన రైతులకు ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టు-కు నేడు విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్..!

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.

### -ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం.-స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం.

హైదరాబాద్:**జులై12ప్రజావినికిడి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగుణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వుషన్ కల్పించాలని నిర్ణయించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)ను సవరించాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ టీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభుత్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర్ణయించింది.




**బిఫ రిజర్వేషన్ల పెంపుతో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం.**

బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగనున్నది. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లకు మించ రాదు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, ఎస్సీలకు 17 శాతం, 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, బీసీలకు 37 స్థానాలను కేటాయించారు. గ్రామ పంచాయతీలు 263 ఉండగా, 70 పంచాయతీల సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించారు. తక్కువ స్థానాలు కేటాయించడంతో విధి లేని పరిస్థితుల్లో ఆసక్తి గల బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. బీసీలకు ఎంపీటీసీ స్థానాలను 37 కేటాయించినప్పటికీ, 76 స్థానాల్లో, సర్పంచ్ స్థానాలను 70 కేటాయించినప్పుటికీ 144 స్థానాల్లో గెలుపొందారు. ప్రస్తుతం 42 శాతం ప్రకారం చూస్తే 13 జడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు 5 నుంచి 6 స్థానాల వరకు, ఎంపీటీసీ స్థానాలు 57, సర్పంచ్ స్థానాలు 110 వరకు కేటాయించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 70 శాతం వరకు పోతే, మిగతా 30 శాతం సీట్లను జనరల్‌కు కేటాయించనున్నారు. వాటిలో కూడా బీసీలు పోటీ చేసి తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయి.

# ఎనర్జిటిక్ స్టార్ పాటకు రాక్ స్టార్ వాయిస్!



సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ గురించి తెలియని వారుండరు. ప్రస్తుతం ఇండియాలో ఉన్న స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో అనిరుధ్ కూడా ఒకరు. చిన్న తనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మ్యూజిక్ డైరెక్టర్ గా తన సత్తా చాటారు అనిరుధ్. తన టాలెంట్ తో వచ్చి అవకాశాలను అందుకుంటూ సినిమా సినిమాకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం అనిరుధ్ చేతిలో ఎన్నో భారీ ప్రాజెక్టులున్నాయి. కింగ్‌డమ్, మ్యాజిక్, కూలీ, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మదరాసీ, జన నాయగన్, ది ప్యారడైజ్, జైలర్2, కింగ్ లాంటి ఎన్నో క్రేజీ సినిమాలకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా బిజీగా ఉంటున్న అనిరుధ్, మరోవైపు సింగర్ గా కూడా పాటలు పాడటం, ఇంకోవైపు మ్యూజిక్ కాన్సర్ట్ లు నిర్వహిస్తూ ఎంతో బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే అనిరుధ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తాను మ్యూజిక్ చేస్తున్న సినిమాలే కాకుండా పక్క మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసే ట్యూన్స్ కు కూడా గాత్రం అందిస్తారని తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ట్యూన్ చేసిన పాటలను పాడి తన గొంతుతో వాటిని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లిన అనిరుధ్ ఇప్పుడు మరో సాంగ్ పాడటానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో అనిరుధ్ ఓ సాంగ్ పాడనున్నట్టు సమాచారం. గత కొన్నాళ్లుగా ఈ సినిమాలో హీరో రామ్ ఓ సాంగ్ ను రాశారని వార్తలు రాగా, ఇప్పుడు పాటను అనిరుధ్ పాడటానికి ఒప్పుకున్నారని అంటున్నారు. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని, ఈ నెలాఖారు నాటికి ఆ స్పెషల్ సాంగ్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే వివేక్- మెర్విన్ మ్యూజిక్ లో పలు పాటలు పాడిన అనిరుధ్ ఇప్పుడు మరోసారి రామ్ సినిమా కోసం పాడనున్నారంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర హీరో పాత్రలో నటించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది.

# సప్తమి తప్పు చేసిందా...!



కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది ముద్దుగుమ్మలు తెలుగు సినిమాల్లో అడుగు పెట్టారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న హీరోయిన్ రష్మిక మందన్న కన్నడ బ్యూటీ అనే విషయం తెల్సిందే. రష్మిక మందన్న మాత్రమే కాకుండా టాలీవుడ్‌లో ఇంకా ఎంతో మంది బెంగళూరు ముద్దుగుమ్మలు ఉన్నారు. తాజాగా కర్ణాటక నుంచి సప్తమి గౌడ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. కాంతర సినిమాతో ఈ అమ్మడికి తెలుగులో ఇప్పటికే గుర్తింపు లభించింది. కాంతార సినిమాతో వచ్చిన పాపులారిటీ కారణంగా తెలుగులో పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. కాంతార సినిమాలో కనిపించిన పాత్ర తరహాలోనే ఆఫర్లు వచ్చాయట. ఎక్కువ శాతం పల్లెటూరు నేపథ్యంలో అమ్మాయిగా, ముక్కు పుడక పెట్టుకుని, లంగా ఓణి ధరించే పాత్రలు రావడంతో వాటిని తిరస్కరించినట్లు చెప్పుకొచ్చింది. కాంతార సినిమా తర్వాత తనకు వచ్చిన ఆఫర్లన్నింటిని చేసి ఉంటే ఇప్పటికే తన సినిమాల సంఖ్య భారీగా పెరిగి ఉండేదని చెప్పుకొచ్చింది. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు చెప్పుకొచ్చిన సప్తమి గౌడ ఇటీవలే నితిన్‌తో కలిసి నటించిన తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి సినిమాల్లో నటించొద్దని అనుకుందో, ఎలాంటి పాత్రలు చేయకూడదని అనుకుందో అదే తరహా పాత్రలో తమ్ముడు సినిమాలో ఈ అమ్మడు కనిపించింది. మోడ్రన్ లుక్‌లో కనిపించాలని ఆశ పడుతున్న సప్తమి గౌడకు ఎక్కువ శాతం పల్లె నేపథ్యం ఉన్న పాత్రలు వస్తున్నాయి. తాను కోరుకుంటున్న పాత్ర కాకుండా మరో పాత్రను ఆఫర్ చేసినా కూడా ఎలా తమ్ముడు సినిమాకు సప్తమి గౌడ ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న పాత్రలను చేయాలని ఆశ పడుతున్న సప్తమి గౌడ ఎలా ఈ పాత్రకు కమిట్ అయిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కాంతార సినిమా విడుదలైన వెంటనే ఈ సినిమాకు ఒప్పుకుందా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు సినిమా దాదాపుగా రెండేళ్ల పాటు మేకింగ్ జరుపుకుంది. కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశ పరిచింది.

# సూపర్ స్టార్ ను ఏడిపించిన బుక్



సూపర్ స్టార్ రజినీకాంత్. ఆయన స్క్రీన్ పై కనిపిస్తే చాలు చూద్దామనుకునే అభిమానులు ఎంతో మంది ఉన్నారు. తన స్టైల్, స్వాగ్ తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను అందుకున్న రజనీకాంత్ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. స్క్రీన్ పై ఆయన తన స్టైల్ లో అలా నడుచుకుంటూ వస్తున్నప్పుడు ఆడియన్స్ నుంచి వచ్చే రెస్పాన్స్ చూస్తే ఆయన క్రేజ్ ఏంటనేది అర్థమవుతుంది. ఏడు పదుల వయసులో కూడా రజినీకాంత్ వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. జైలర్ సినిమా తర్వాత సూపర్ ఫామ్ లోకి వచ్చిన రజినీ ఇప్పుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.కాగా రజినీకాంత్ రీసెంట్ గా ఓ ఈవెంట్ కు హాజరయ్యారు. వెంకటేషన్ రాసిన గొప్ప నవల వేల్పారికి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా దానికి రజినీకాంత్ చీఫ్ గెస్టుగా హాజరై అసలు ఇలాంటి కార్యక్రమానికి 75 ఏళ్ల ఏజ్ లో కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని స్లో మోషన్ లో నడవడం తప్ప బుక్స్ గురించి పెద్దగా తెలియని తనను ఎందుకు పిలిచారా అని షాకయ్యానని అన్నారు. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తాను మాట్లాడిన మాటలు హాట్ టాపిక్ అయిందని, అందుకే ఈసారి ఎంతో ఆచితూచి మాట్లాడతానని పేర్కొన్నారు. ఏం మాట్లాడాలనేది విజ్ఞానం నేర్పితే ఎలా చెప్పాలనేది టాలెంట్ చెప్తుందని, అది ఎంత చెప్పాలనేది స్టేజ్ డిసైడ్ చేస్తుందని, కానీ ఏం చెప్పకూడదనే విషయాన్ని మాత్రం మన అనుభవాలు నేర్పుతాయని రజినీ చెప్పారు. అయినా ఇలాంటి ఈవెంట్లకు కమల్ హాసన్ లేదా శివ కుమార్ అయితే సరిగ్గా సరిపోతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తనకు బుక్స్ చదవాలనే ఇంట్రెస్ట్ రామకృష్ణ ఆశ్రమం వల్ల వచ్చిందని, ఇప్పటివరకు ఎన్నో గొప్ప పుస్తకాలను చదివానని చెప్పిన ఆయన కొందరు రచయితల్ని గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచనలు తననెంతో ప్రభావింత చేశాయని చెప్పిన సూపర్ స్టార్ ఆయన రాసిన ఓ పుస్తకం చదివి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వెల్లడించారు.తన స్నేహితుల సూచన మేరకు తాను వేల్పారి బుక్ చదవడం మొదలుపెట్టి పావు వంతు పూర్తి చేశానని, మిగిలిన పుస్తకం సినిమా నుంచి రిటైర్ అయ్యాక పూర్తి చేయాలనుకుంటున్నట్టు తెలిపారు. అయితే వేల్పారి బుక్ ఆధారంగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఓ సినిమా తీయనున్న విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పగా, ఈ బుక్ ఆధారంగా శంకర్ తీయబోచే ఆ సినిమా కోసం తానెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు రజినీ తెలిపారు.

# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.




# అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా : శంకర్



ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు- తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్- కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు. దీంతో ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారు. దీనికోసం కన్నడ హీరో యశ్‌తో కూడా సంప్రదింపులు జరిపినట్లు- వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ నిర్మాతలు కూడా ఇందులో భాగం కానున్నట్లు- టాక్ వినిపిస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613